PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :152 | పేజీలు : 8 | వెల రూ.5 | గురువారం. 18.06.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లి దండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.





# విద్యతోనే మార్పు

## ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తాం
- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలో అపోహలు వీడాలి
- ఇక్కడే ఉత్తమ విద్యా బోధన లభిస్తుంది
- విద్యపై ఏటా ₹27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కొత్త విద్యా విధానం రూప కల్పనకు కమిటీ వేశాం
- ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రభాత సూర్యుడు



### విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు..

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు.

### ఆరుట్లలో పబ్లిక్ స్కూల్ ..

ముందుగా రేవంత్ ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లకు చేరుకున్నారు.. హెలిప్యాడ్ నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్ వరకు పాఠశాలకు చెందిన బస్సులో ప్రయాణించారు. అనంతరం టీపీఎస్‌ను ప్రారంభించి.. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడారు. ప్రీప్రైమరీ విభాగాలను సందర్శించారు. పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్‌ను సందర్శించిన సీఎం.. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం మొక్క నాటారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. ఫుట్ బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి ఫుట్ బాల్ ఆడారు సీఎం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుట్లలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### కులానికో స్కూలు పెట్టిన గత ప్రభుత్వం

గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగిపోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## టెలిగ్రామ్‌పై నిషేధం.. కేంద్రంపై రాహుల్ గాంధీ, కేజ్రీవాల్ విమర్శలు..

ఢిల్లీ,ప్రభాత సూర్యుడు: నీట్–యూజీ రీ–ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగించుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

# సంక్షేమం లేని రేవంత్ పాలన

## ఎక్కడ చూసినా కూల్చివేతలే

- వ్యవసాయం రంగంలోనూ సంక్షోభమే
- దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- మంత్రులందరూ ఆయన భాటలోనే
- పాలేరు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్



ప్రభాత సూర్యుడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే.. ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారని దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బుధవారం సర్‌పై జరిగిన కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యమనేత కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు.

### ప్రజాపాలనలో వ్యవసాయం సంక్షోభం..

రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పు కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని కేటీఆర్ స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేశామని చెప్పారు.

### సర్ పై అప్రమత్తంగా ఉండండి..

బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు సర్ జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్ ని పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జులై) 25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారని.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాత మధు,



పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### వారికి మెరుగైన ట్రీట్‌మెంట్ ఇవ్వాలి..

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి శివారులోని కేసీఆర్ నగర్‌లో పానీపూరీ తిని పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వైద్యులు, అధికారులు, స్థానిక నాయకులకు ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ నగర్‌లో తోపుడు బండిపై విక్రయిస్తున్న పానీపూరి తిని 12 మంది చిన్నారులు, ఏడుగురు పెద్దవాళ్లు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 12 మంది చిన్నారులు నిన్న రాత్రే సిరిసిల్ల ఆసుపత్రిలో చేరగా, ఈరోజు ఉదయం మరో ఏడుగురు పెద్దవారు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. మొత్తం 19 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, వీరికి ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని, అందరూ వేగంగా కోలుకుంటున్నారని వైద్యులు కేటీఆర్‌కు వివరించారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారన్న విషయం తనకు ఎంతో రిలీఫ్ ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

మధిర జూన్ 17 ప్రభాత సూర్యుడు బోనకల్ ఉపాధీ కూలీలకు నష్టం చేసే వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంనాడుమండలంలోని కలకోట గ్రామంలో చెరువు కట్ట వద్ద పనుల చేస్తున్న ఉపాధీ కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర బడ్జెట్లో ప్రతి ఏటా ఉపాధి హామీ పనులకు కేటాయింపులు తగ్గిస్తూ వస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వలసలు, ఆర్థిక ఇబ్బందులు,ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. తక్షణమే ఉపాధీ పనుల్లో రెండు సార్లు ఫోటో తీసే విధంగా రద్దు నిలిపివేయాలని కోరారు. గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకాన్ని బలోపేతం చేసి, కూలీల హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ పేదల వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దరించాలని ఆయన కోరారు. ఈనెల 23న ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని బికేఎంయు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు తోటపల్లి యేసు, సోసైటీ డైరక్టర్ యంగల సుందరరావు, షేక్ జానీ, షేక్ జాన్బీ, మాతంగి ప్రమీల, యంగల కృష్ణవేణి, మాతంగి జనార్ధన్రావు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న గొడవలు భవిష్యత్తుకు భారంగా మారొద్దు

## ఉప్పల్ పోలీసులు

ఉప్పల్, జూన్ 17 ప్రభాత సూర్యుడుఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, చిన్నపాటి గొడవలకు పాల్పడడం వంటి ఘటనలకు సంబంధించి నమోదు చేసిన పెట్టీ కేసులను బుధవారం కోర్టులో ప్రవేశపెట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితులతో జరిమానాలు చెల్లింపజేయగా, కొందరికి మేజిస్ట్రేట్ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవా శిక్షలు విధించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేస్తూ, చిన్న చిన్న కారణాలతో గొడవలకు దిగడం వల్ల భవిష్యత్తులో అనవసర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు.



# కంకర నిర్లక్ష్యం.యువకుడి ప్రాణం బలి

మధిర జూన్ 17ప్రభాత సూర్యుడుమధిర చెరువు కట్టపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందడం తీవ్ర విషాదానికి గురిచేసింది. ప్రమాద స్థలంలో రోడ్డుపై కంకర, చిన్న రాళ్లు చెల్లాచెదురుగా ఉండటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.స్థానికుల కథనం ప్రకారం, రోడ్డుపై ఉన్న కంకర కారణంగా బైక్ అదుపుతప్పి స్కిడ్ అయి ప్రమాదం జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ కంకర మున్సిపాలిటీ పనుల వల్ల వచ్చిందా? లేక ప్రైవేట్ పనుల వల్ల వచ్చిందా? అన్నది అధికారులు స్పష్టంచేయాల్సి ఉంది.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే విధంగా రహదారులపై కంకర వదిలేయడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల అసలు కారణాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం మరొక ప్రాణాన్ని బలితీసుకోకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రజల కోరారు .



# నేడు ఉప్పల్‌లో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉప్పల్, జూన్ 17 ప్రభాత సూర్యుడునిర్వహణ పనుల కారణంగా గురువారం 18 ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉప్పల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రాఘవేంద్ర కాలనీ ఫీడర్‌కు నిర్వహణ పనులు చేపట్టనున్నారు. దీంతో సిరిగిరి కాలనీ, సాయిరాం నగర్, బీరప్పగడ్డ, బ్యాంక్ కాలనీ, ధర్మపురి కాలనీ, ప్రశాంత్ నగర్, రాఘవేంద్ర కాలనీ, తూర్పు కల్యాణ్‌పురి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉప్పల్ కల్సా 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఏషియన్ ఫీడర్‌కు నిర్వహణ పనులు చేపట్టనున్నారు. దీంతో ఉప్పల్ మెయిన్ రోడ్, స్వరూప్‌రెడ్డి నగర్, ఏషియన్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలు సహకరించాలని ఏఈ ఎం. నిఖిల్ కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం

## ..జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య.

మంచిర్యాల బ్యూరో, జూన్ 17, ప్రభాత సూర్యుడు

జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య తెలిపారు. ఈమేరకు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20 (శనివారం) న మంచిర్యాల జిల్లా కోర్టు పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా కక్షిదారులు రాజీ ద్వారా పరిష్కరించుకోగల కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సివిల్ కేసులు, రాజీకి అనుకూలమైన క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సైబర్ క్రైమ్‌కు సంబంధించిన రాజీ కేసులు తదితర అంశాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు లోక్ అదాలత్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల సత్వర పరిష్కారం కోసం జిల్లా న్యాయ సేవా సంస్థ లేదా సంబంధిత మండల న్యాయ సేవా సంఘాలు (లక్సెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి)లను సంప్రదించాలని కోరారు.న్యాయ వివాదాలను త్వరితగతిన, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

## ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్

## ప్రభుత్వ బడి ముద్దు ప్రైవేట్ బడి వద్దు

## సర్పంచ్ లాలాపేట బందయ్య

షాబాద్ ప్రభాత సూర్యుడు షాబాద్ మండల్ మన్మరి ప్రాథమిక పాఠశాలలో ఈ విద్య సంవత్సరానికి గాను యూ కే జీ,ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లాలాపేట బందెయ్య,ఉపసర్పంచ్ బేగరి శంకరయ్య చే ఓంకారంతో ఓనమాలు దిద్దించి,అక్షర శకానికి శ్రీకారం చుట్టరు ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకొని మన్మరి గ్రామానికి చెందిన గుడికాడి రవి,బేగరి శంకరయ్య,చెట్టుకింది నరసింహులు,ఆడాల బీరయ్య,విద్యార్థుల చదువుకు అవసరమైన స్టేషనరీ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు,పెన్సిల్,కంబాక్స్, ఎరాజర్,షాప్నర్స్,తదితర సామాగ్రిని విద్యార్థులకు వితరణ చేయడం జరిగింది.అనంతరం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన నూతన పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు ,పలుకలు గ్రామ సర్పంచ్ పాలకవర్గం చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భాశీగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని మరికొందరు గ్రామ యువకులు,సామాజిక కార్యకర్తలు,రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగ్స్,టై బెల్ట్,షూ,లంచ్ ప్లేట్స్,పాఠశాలలో మౌనిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరడం జరిగింది.ప్రభుత్వ బడుల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రైవేటుకు దీటుగా బోధించే సామర్థ్యం గల నిషితులైన ఉపాధ్యాయులు ఉన్నారు కాబట్టి గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వం ప్రతి ఏటా విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు,రెండు జతల ఏకరూప దుస్తులు, రుచికరమైన మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాలపేట బందయ్య మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నైపుణ్యం గల ఉపాధ్యాయులతో విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు ప్రైవేట్ బడులు ధనార్చునే ముఖ్యదేయంగా పనిచేస్తాయని తెలిపారు కాబట్టి ప్రైవేట్ బడుల్లో బీద మధ్యతరగతి పిల్లలను చేర్పించి కష్టాలు పడవద్దని తెలియజేశారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి సుఖసంతోషాలతో జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి అశోక్,గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య,ఉప సర్పంచ్ బేగరీ శంకరయ్య,వార్డు సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేష్, నగేష్, మహేష్ వెంకటేశ్వరి,లక్ష్మి, అంజమ్మ,పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ ,శ్రీలత, చంద్రకళ,అనురాధ, అంగన్వాడీ టీచర్ గిరిజ, వంటమనిషి శ్యామలమ్మ, స్కావెంజర్ మల్లమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నరు





# పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ కే.హరిత

ఆసిఫాబాద్ జూన్ 17 ప్రభాత సూర్యుడు ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి గ్రామస్థులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. బుధవారం కేరవేరి మండలం గోయగం గ్రామంలోప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, వాటి మౌలిక వసతుల కల్పనకు మరియు నాణ్యమైన విద్యా ప్రమాణాల పెంపుదలకు తమ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులతో కలిసి పాఠశాలలో నిర్వహిస్తున్న 'సామూహిక అక్షరాభ్యాసం' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలోని అదనపు తరగతి గదుల నిర్మాణానికి, పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు, దాతలు చూపిస్తున్న చొరవను అభినందించారు. రాయంపేట పాఠశాలను ఒక ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా ముందుకు రావడం ఆదర్శనీయమన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలను ఇదే రీతిలో అభివృద్ధి పథంలో నడిపించాలని విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

## అధికారులు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి

మంచిర్యాల, జూన్ 17, ప్రభాత సూర్యుడు సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను సాధించేందుకు అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని, చట్టం ప్రకారం 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులకు, ప్రజా సమాచార అధికారులకు, సహాయ ప్రజా సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. కమిషన్ ముందు అప్పీళ్ళ పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు (ప్రాxూం) తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పెండింగ్ లో ఉన్న అప్పీళ్ళ దరఖాస్తులను ప్రభుత్వ శాఖల వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు జాతీయ తెలుగు దినపత్రిక



## కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్సీ రైతుల నిరసన

**రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్ వెల్లడించారు.**



కొత్తగూడెం జూన్ 18 ప్రభాత సూర్యుడు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 22న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరసన ప్రదర్శన చేయాలని తలపెట్టినట్లు వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంత జిల్లాలో ఎస్సీ రైతులు తరతరాలుగా సాగు చేస్తున్న భూములున్న పట్టా పాస్ పుస్తకాలు లేని కారణంగా ఎరువులు తీసుకోవడానికి ఆన్లైన్లో పట్టా సర్వే నెంబర్లతో బుక్ చేసుకోవాలనే నిబంధనల వల్ల ఎస్సీ రైతులు యూరియా, డి ఏ పి ఎరువులు ప్రభుత్వం నుండి అందక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్సీ రైతులు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బాధిత ఎస్సీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలియజేశారు.

## ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్**



కొత్తగూడెం జూన్ 18ప్రభాత సూర్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఒ ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఒ ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన జిల్లా కుష్ఠు నిర్మూలన కార్యక్రమాల పై డిపిఎంఓలు (లెప్రసీ)మరియు హెల్త్ ఎడ్యుకేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కుష్ఠు వ్యాధి అనుమానితులను త్వరితగతిన గుర్తించి పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ (వీఖు) చికిత్స ప్రారంభించి పూర్తిస్థాయిలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఆరోగ్య కేంద్ర పరిధిలో యాక్టివ్ కేస్ సెర్చ్, కాంటాక్ట్ సర్వేలు, ఫాలోఅప్ పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కుష్ఠు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని హెల్త్ ఎడ్యుకేటర్లకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, వైకల్య నివారణ చర్యలు, స్వీయ సంరక్షణ (ావశ్రీట ఋతీవ) పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, గ్రామ సభలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పోషణ కమిటీ సమావేశాల ద్వారా ఆరోగ్య విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతేకాకుండా ఐఈసీ మరియు బీసీసీ కార్యక్రమాలను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో రికార్డులు, నివేదికలను సకాలంలో నవీకరించడం, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో చేతబడి, బాణమతి క్షుద్ర పూజలు మరియు మూఢనమ్మకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆరోగ్య విద్యా బోధకులకు ఆదేశించారు ఈ సమావేశంలో ఐతీ ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, భద్రూ పీజీయోతెరపిస్ట్ , మోహన్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్లు జయలక్ష్మి, రమాదేవి ,బేబీ , వినయ్ కుమార్, బద్రు, ప్రతిభ, మరియు సంబంధిత జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..



భద్రాచలం జూన్ 17 ప్రభాత సూర్యుడు భద్రాచలం, టి ఎమ్ సి కాలనీలో దేగల ప్రదీప్ పల్లవి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజల సొంతింటి గల నెరవేరుతున్న సందర్భంగా గృహప్రవేశానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి అభినందనలు తెలియజేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ – గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేగల ప్రదీప్ – పల్లవి దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, గాడి విజయ్, వేముల అనిల్ , కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## అనంతారం క్లస్టర్ రైతులకు యూరియా యాప్, ప్రకృతి వ్యవసాయం, సన్న రకాల సాగుపై అవగాహన కార్యక్రమం

అశ్వారావుపేట జూన్ 18(ప్రభాత సూర్యుడు అశ్వారావుపేట మండలంలోని



అనంతారం క్లస్టర్ పరిధిలో గల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్ మాట్లాడుతూ రైతులు యూరియా యాప్ను ఎలా వినియోగించుకోవాలో వివరించి, యాప్ ద్వారా లభించే సేవలు మరియు ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. అలాగే నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల ద్వారా పంటల సాగు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సన్న రకాల వరి సాగు, ప్రస్తుత ఎల్నినో పరిస్థితులు, వాటి ప్రభావం మరియు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోసహాయ వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్, వ్యవసాయ అధికారి పి. శ్రీనివాసరావు, నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ అనూష దేవి,వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) షకీరా భాను, సతీష్, రవీంద్రరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు మండలంలో యూరియా 4068 బాగ్స్ అందుబాటులో వున్నాయి. అందులో నారాజూ నారాయణ పురం నందు 2438 బాగ్స్ ,అశ్వరావు పేటఖఐం నందు 344మరియు ప్రైవేట్ డీలర్స్ దగ్గర 1294 అందుబాటులో వున్నాయి. కావున రైతులు యూరియా బుక్ చేసుకోవచ్చు. పట్టాదారు పాసుబుక్ లేని రైతులు పహాణి ద్వారా వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర రిజిస్టర్ చేసుకొని మైబైల్ నెంబర్ ద్వారా అప్ లో బుక్ చేసుకోవచ్చు.

## ఆకస్మికంగా నరసాపురం పాఠశాలను పరిశీలించిన సందర్శించిన గ్రామ సర్పంచ్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్..

**ఉచిత పాఠ్యపుస్తకాల, నోట్ పుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన తనిఖీ, విద్యార్థులు వితరణ చేసిన మైక్ సెట్ ప్రారంభం..**





దుమ్ముగూడెం జూన్ 17 ప్రభాత సూర్యుడు నర్సాపురం గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీమతి కుంజా కనకరత్నం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పూజారి రత్నకుమారి పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించటం, వంటశాలలో పరిశుభ్రత బియ్యము భద్రత వంటలో ఉ



పయోగించే వివిధ రకాల వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకములు మరియు నోట్ పుస్తకాలను సర్పంచ్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇది ఇలా ఉ ండగా గత సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులందరూ పాఠశాలకు బహుకరించిన మైక్ సెట్ ను ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంజా కనక రత్నం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అంకుటిత దీక్షతో చదువుతూ మంచి క్రమశిక్షణతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది. అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి పూజారి రత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించిన విద్యార్థులను అభినందిస్తూ గత రెండు సంవత్సరాలుగా పదో తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధిస్తున్నామని ఈ సంవత్సరం కూడా ముందస్తు ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఇంచార్జ్ పి విజయబాబు, టెక్స్ట్ బుక్ ఇంచార్జ్ అయిన పి.వి. రమణ, టి. రాంజీ, సి.హెచ్.అనిల్, కె.వి. వెంకట్రావు ఉ పాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## నేడే సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే పర్యటన.

సింగరేణి జూన్ 17 ప్రభాత సూర్యుడు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం సింగరేణి మండలం లో పర్యటించనున్నారు అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వివాహ వేడుకల్లో, మాదారం గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీలకు శంకుస్థాపన, మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో, ఇందిరా మహిళా శక్తి వివో బిల్డింగ్ శంకుస్థాపన, అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ పాల్గొనున్నారు. సింగరేణి మండలంలో అన్ని శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు తెలిపారు.



## గుమ్మడిదల మండలంలో జోరుగా:నల్లమట్టి దందా!

**చెరువులు– కుంటలు పరాహావిక ప్రాంతంలో అక్రమంగా తవ్వకాలు.**
**రైతుల పేరిట టిప్పర్ల ద్వారా తరలింపు.**
**అందిన కాడికి దోచుకుంటున్న అక్రమార్కులు.**
**నిత్యం వందల ట్రిప్పులు... ధ్వంసం అవుతున్న రహదారులు.**
**అతివేగంతో చోటు చేసుకుంటున్న ప్రమాదాలు.**
**పట్టించుకోని సంబంధిత అధికారులు.**

జూన్ (17) ప్రభాత సూర్యుడు గుమ్మడిదల మండలంలోని ఎర్ర చెరువు మరియు పరిసరల పరివాహక ప్రాంతాల నుండి కొందరు అక్రమార్కులు పెద్ద,పెద్ద యంత్రాల ద్వారా మట్టి తవ్వకాలు చేపట్టి టిప్పర్ల ద్వారా తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు! అక్రమార్కులందరూ సిండికేట్ గా మారడం గమహ్నాహారం! నల్ల మట్టి తవ్వకాలకు అసలు వీరు అనుమతి తీసుకున్నారా లేదా అనేది ప్రశ్నార్థకం. నల్ల మట్టి తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లడంతో ఇటీవల మండలంలోని అన్నారం మున్సిపాలిటీ పరిధిలోని యూనివర్సల్ దాబా ఎదురుగా టిప్పర్ ఢీకొని ఒకరు మరణించగా! ఎంతోమంది గాయపడిన సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రమాదాలతో గత ఏడాది మున్సిపాలిటీ ప్రజలు రాస్తారోకోలు, నిరసనలు చేసినప్పటికీ నల్ల మట్టి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడలేకపోయింది. కావున ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, స్థానిక కౌన్సిలర్లు నల్లమట్టి అక్రమ దందను నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



## తెల్లాపూర్ మాజీ చైర్పర్సన్ లలిత సోమిరెడ్డి ఆర్థిక సాయం

జూన్ 17 ప్రభాత సూర్యుడు బుధవారం నాడు ఎంఐజీ ఫేజ్–2, విద్యుత్ నగర్, రోడ్ నెం.15లో ఉన్న గోపాల్ సెలూన్ షాప్ గతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో, ఆయనకు అండగా నిలుస్తూ తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ లలిత సోమిరెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసి, తిరిగి తన జీవనోపాధిని పునఃప్రారంభించేందుకు తోడ్పాటును అందించారు. ఇదే సందర్భంగా విద్యుత్ నగర్ రోడ్ నెం.11/12లో నూతనంగా ప్రారంభమైన మంగళి ఆంజనేయులు హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవానికి హాజరైన వారు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికీ ఆత్మీయ స్వాగతం పలికి, సత్కరించిన మంగళి ఆంజనేయులుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లచ్చిరామ్ బాబ్జి, మాజీ ఎంఐజీ జనరల్ సెక్రటరీ యాదయ్య, మాజీ ఎంపీటీసీ ఇంగ్లీష్ యాదగిరి,ఎంఐజీ డైరెక్టర్ వెంకటయ్య ,మాజీ వార్డ్ మెంబర్ శ్రీశైలం, కెంసారం శ్రీధర్, మంగళి నర్సింహ,మంగళి లింగం గారు, బాస్ రాజు గారు మరియు విద్యుత్ నగర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.





# హ్యూమానిటీ ఓవర్ స్కామ్..
# జీవీ ప్రకాశ్ మరోసారి హెల్పింగ్ హ్యాండ్!


కష్టాల్లో ఉన్నామని ఎవరైనా చెబితే చాలు, ఆలోచించకుండా సాయం చేసే గొప్ప మనసున్న రియల్ హీరో సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్. కష్టాల్లో ఉన్నామని ఎవరైనా చెబితే చాలు, ఆలోచించకుండా సాయం చేసే గొప్ప మనసున్న రియల్ హీరో సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్. గతంలో కొందరు కేటుగాళ్లు సోషల్ మీడియాలో ఫేక్ స్టోరీలతో ఆయన్ను మోసం చేసి డబ్బులు నొక్కేసినా, ఆయన మాత్రం తనలోని మానవత్వాన్ని చంపుకోలేదు. తాజాగా మరో నెటిజన్ కష్టాన్ని చూసి చలించిపోయిన జీవీ, వెంటనే స్పందించి భారీ సాయం అందించి అందరి హృదయాలను గెలుచుకున్నారు. ఆపన్నహస్తం అందించిన మల్టీ ట్యాలెంటెడ్ హీరో:మన టాలీవుడ్, కోలీవుడ్‌లో జీవీ ప్రకాశ్ కుమార్ గురించి తెలియని వారుండరు. ఏఆర్ రెహమాన్ మేనల్లుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి, తన అద్భుతమైన మ్యూజిక్‌తో, నటనతో బిజీ హీరోగా మారారు. అయితే సినిమాలే కాకుండా, సమాజంపై ఆయనకున్న బాధ్యత, సామాజిక స్పృహ చాలా ఎక్కువ. ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకొచ్చే అలవాటు జీవీకి ఉంది. సోషల్ మీడియాలో మెరిసిన జీవీ ప్రకాశ్ పెద్ద మనసు: తాజాగా ఒక నెటిజన్ తన కుటుంబ సభ్యుడి సర్జరీ కోసం అత్యవసరంగా డబ్బులు కావాలంటూ ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టాడు. దీన్ని గమనించిన కొందరు నెటిజన్లు జీవీ ప్రకాశ్‌ను ట్యాగ్ చేస్తూ సాయం చేయమని కోరారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే జీవీ, ఆ పోస్ట్‌ను చూసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా రూ.50 వేలు సదరు వ్యక్తికి పంపించేశారు. "నా వైపు నుంచి ఇది చిన్న సాయం.. ఇది నిజమైన కష్టమేనని నమ్ముతున్నాను" అంటూ ఆయన ఇచ్చిన రిప్లై ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారింది. గతంలో జరిగిన రూ.20 వేల దారుణమైన మోసం: నిజానికి గతంలో జీవీ ప్రకాశ్ కుమార్ ఇలాగే ఒక




పెద్ద మోసానికి గురయ్యారు. గతేడాది ఒక గుర్తుతెలియని వ్యక్తి చాలా ఏళ్ల క్రితం చనిపోయిన ఒక వృద్ధురాలి ఫోటో పెట్టి, ఆమె తన తల్లి అని, అంత్యక్రియలకు డబ్బుల్లేవని అబద్ధం చెప్పాడు. ఇక ఆ కట్టుకథను నమ్మిన జీవీ, మానవత్వంతో వెంటనే రూ.20 వేలు గూగుల్ పే చేశారు. కానీ ఆ తర్వాత అది కేవలం డబ్బులు లాగడానికి చేసిన ఫేక్ స్కామ్ అని తెలిసి అందరూ షాక్ అయ్యారు. నటుడికి నిర్మాత లీగల్ నోటీసులు.. 50 లక్షల డిమాండ్! మోసాల కంటే మానవత్వమే మిన్న: ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు తెరిచి, హాస్పిటల్ బిల్లుల పేరిట సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరినీ మోసం చేసే ముఠాలు ఎక్కువైపోయాయి. ఇలాంటి అనుభవాలు ఎదురైతే ఎవరైనా సాయం చేయడానికి వెనకాడుతారు. ఇక కానీ జీవీ ప్రకాశ్ మాత్రం, ఒకరు మోసం చేశారని నిజంగా కష్టాల్లో ఉన్న మరొకరికి సాయం చేయడం ఆపకూడదని నిరూపించారు. అందుకే నెటిజన్లు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఈ నటుడు విమానాలు నడుపుతాడు..
# దంత వైద్యంలో స్పెషలిస్ట్!

అమీర్ ఖాన్ దర్శకత్వంలో 2007లో విడుదలైన –తారే జమీన్ పర్– చిత్రం కేవలం ఒక సినిమాగా కాకుండా...





సమాజంలో ఒక బలమైన సాంస్కృతిక మార్పుకు నాంది పలికింది. అమీర్ ఖాన్ దర్శకత్వంలో 2007లో విడుదలైన –తారే జమీన్ పర్– చిత్రం కేవలం ఒక సినిమాగా కాకుండా... సమాజంలో ఒక బలమైన సాంస్కృతిక మార్పుకు నాంది పలికింది. పిల్లల పెంపకం.. విద్యా వ్యవస్థలోని లోపాలు .. లెర్నింగ్ డిజబిలిటీస్ (నేర్చుకోవడంలో ఇబ్బందులు) ఉన్న పిల్లల విషయంలో సమాజం ప్రదర్శించాల్సిన బాధ్యతపై ఈ సినిమా విస్తృతమైన చర్చకు తెర తీసింది. ఈ చిత్రంతోనే ఇద్దరు బాల నటులు ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా పరిచయమయ్యారు. వారిలో ఒకరు ప్రధాన పాత్రధారి దర్శీల్ సఫారీ కాగా.. మరొకరు అతడి అన్నయ్యగా నటించిన సాచేత్ ఇంజనీర్. ఈ చిత్రంలో సాచేత్ ఇంజనీర్ పోషించిన –యోహాన్ అవస్థి– పాత్ర చాలా ఇంపార్టెంట్ రోల్. కథానాయకుడు ఈషాన్ అవస్థి (దర్శీల్ సఫారీ) చదువులో వెనుకబడి తండ్రి కోపానికి గురవుతుంటే అతడికి పూర్తి భిన్నంగా యోహాన్ చదువులోనూ, ఆటల్లోనూ ఎప్పుడూ టాపర్‌గా నిలుస్తాడు. అయినా తమ్ముడిని అర్థం చేసుకుని ఎంతో ప్రేమను, ఆప్యాయతను చూపే ఆదర్శవంతమైన అన్నయ్యగా యోహాన్ పాత్ర కనిపిస్తుంది. ఈషాన్ మానసిక స్థితిని అర్థం చేసుకుని.. అతడిని సముదాయించే యోహాన్ పాత్ర ప్రేక్షకులకు ఎంతో నచ్చింది. సినిమా ఘనవిజయం సాధించినా సాచేత్ ఇంజనీర్ గ్లామర్ ప్రపంచానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. బాలీవుడ్‌లో కొనసాగే అవకాశం ఉన్నా.. తన ఉన్నత విద్యాభ్యాసానికే అతడు మొదటి ప్రాధాన్యతనిచ్చాడు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ నటుడు ప్రస్తుతం లండన్ (యూకే)లో స్థిరపడి అక్కడ ఒక విజయవంతమైన డెంటిస్ట్ (దంతవైద్యుడు)గా తన వృత్తిని కొనసాగిస్తున్నాడు. సినిమా రంగంలో మెరిసిన ఒక నటుడు, వైద్య రంగంలో రాణించడం నిజంగా విశేషం. అయితే సాచేత్ ప్రతిభ దంత వైద్యంతోనే ఆగిపోలేదు. అతడు తన నిజ జీవితంలో వైద్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. మరోవైపు పైలట్ కావాలనే తన కల వైపు కూడా అడుగులు వేశాడు. ఇప్పటికే లైసెన్స్ పొందిన పైలట్‌గా ఎదగడానికి అవసరమైన శిక్షణను పూర్తి చేస్తూ.. విమానాలను నడుపుతున్నాడు.

# నాగ్ అశ్విన్ విజయాల వెనుక అసలు రహస్యమిదేనా?




అయితే నాగ్ అశ్విన్ మాత్రం పూర్తిగా భిన్నమైన దృక్పథాన్ని అనుసరిస్తానని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమలో డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నాగ్ అశ్విన్, కేవలం మూడు సినిమాలతోనే దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఎవడే సుబ్రహ్మణ్యం, మహానటి, కల్కి 2898ఏడి వంటి విభిన్న సినిమాలతో తన క్రియేటివిటీని ప్రూవ్ చేసుకున్న నాగి, ఇప్పుడు డైరెక్టర్ గానే కాకుండా నిర్మాతగానూ సక్సెస్‌ఫుల్ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా ఆయన నిర్మించిన సింగ్ గీతం విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో నిర్వహించిన ప్రమోషనల్ ఈవెంట్ లో నాగ్ అశ్విన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. సినిమా నిర్మాణం అనేది బయటకు కనిపించేంత సులభమైన ప్రక్రియ కాదు. ముఖ్యంగా వందలాది మంది టీమ్‌తో, భారీ బడ్జెట్‌లతో రూపొందే సినిమాల విషయంలో ప్రతి రోజూ కొత్త ఛాలెంజెస్ ఎదురవుతుంటాయి. షెడ్యూళ్ల ఒత్తిడి, టెక్నికల్ ఇష్యూస్, అనుకోని మార్పులు, సమయాభావం వంటి అంశాలు డైరెక్టర్ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది డైరెక్టర్లు తమ సహనాన్ని కోల్పోయిన సందర్భాలు ఇండస్ట్రీలో తరచూ వినిపిస్తుంటాయి. అయితే నాగ్ అశ్విన్ మాత్రం పూర్తిగా భిన్నమైన దృక్పథాన్ని అనుసరిస్తానని చెప్పారు. సెట్స్‌లో ఎవరినీ తిట్టడం గానీ, అరవడం గానీ చేయనని వెల్లడించిన ఆయన, దానికి వెనుక ఉన్న ఆలోచనను కూడా వివరించారు. ఒకవేళ కోపంతో రియాక్ట్ అయితే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంటుందని, అలాగే అక్కడ పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సినిమా అనే ఒకే టార్గెట్ కోసం కష్టపడుతుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్నిసార్లు పరిస్థితులు మన కంట్రోల్ లో ఉండవని, వాటికి ఎన్నో రీజన్స్ ఉండొచ్చని పేర్కొన్నారు. ఇతరులపై కంటే తనపైనే తాను ఎక్కువగా కోపపడతానని కూడా నాగి ఈ సందర్భంగా చెప్పడం విశేషం. చాలా సందర్భాల్లో ప్రాబ్లమ్స్‌ను ముందుగానే గుర్తించినప్పటికీ, సరైన టైమ్ లో వాటికి రియాక్ట్ అవలేకపోయాననే ఫీలింగ్ తనను బాధిస్తుందని ఆయన తెలిపారు. ఇది ఆయన వ్యక్తిత్వంలోని ఆత్మపరిశీలనను ప్రతిబింబించే అంశంగా చెప్పవచ్చు. నాగ్ అశ్విన్ కెరీర్‌ను పరిశీలిస్తే, ఆయన సాధించిన విజయాల వెనుక ఈ మానసిక ధోరణి కీలక పాత్ర పోషించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహానటి వంటి ఎమోషనల్ బయోపిక్ నుంచి కల్కి 2898ఏడి వంటి భారీ సైన్స్ ఫిక్షన్ సినిమాను సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కించడం వెనుక కేవలం టాలెంట్ మాత్రమే కాదు, ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం కూడా ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. లీడర్‌షిప్ అంటే గట్టిగా అరవడం లేదా భయపెట్టడం కాదని, క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రశాంతంగా ఉండి టీమ్‌ను ముందుకు నడిపించడం అని నాగ్ అశ్విన్ మాటలు మరోసారి గుర్తు చేస్తున్నాయి. డైరెక్టర్ గా ఆయన సక్సెస్‌లకు కారణం కేవలం విజన్ మాత్రమే కాదు, ఆ విజన్‌ను ప్రశాంతతతో అమలు చేసే విధానమూ కావచ్చని ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# శర్వా సినిమాలో ప్రీతి ముకుందన్..
# జోడీ అదిరిపోవాల్సిందే..!



ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను ఆగస్టు 28న థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే, శర్వానంద్ డైరెక్టర్ శ్రీను వైట్ల దర్శకత్వంలో ఒక అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను పట్టాలెక్కించనున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ–ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోగా, ఈ ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో శర్వానంద్ సరసన నటించేందుకు యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను హీరోయిన్‌గా సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో మంచు విష్ణు హీరోగా నటించిన 'కన్నప్ప' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి ప్రీతి అడుగుపెట్టింది. రీసెంట్‌గా 'బ్లాస్ట్' చిత్రంతో బాక్సాఫీస్ దగ్గర సందడి చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు శర్వా సరసన నటిస్తుందనే వార్త సినీ సర్కిల్స్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది.ఇక ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మించనుండగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆగస్టు నెలలో ప్రారంభం కానుంది. శర్వానంద్–శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# పెద్ది : కొత్త సీన్స్ పై అభిమానుల్లో
# అయోమయం..!




రామ్ చరణ్ బ్లాక్‌బస్టర్ హిట్ 'పెద్ది' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా వసూలు చేసి థియేటర్లలో విజయవంతంగా నడుస్తోంది. అయితే, బుధవారం (ఈరోజు) నుండి సినిమాకు కొన్ని కొత్త సీన్లు జోడిస్తున్నట్లు ఇటీవల ఒక ఈవెంట్‌లో దర్శకుడు బుచ్చిబాబు సానా ప్రకటించారు. ఈ అదనపు ఫుటేజ్‌ను థియేటర్లలో చూసేందుకు అభిమానులు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు.

–నీ, డైరెక్టర్ ప్రకటన చేసినప్పటికీ నిర్మాణ సంస్థ (వృద్ధి సినిమాస్) నుండి ఎలాంటి అధికారిక సోషల్ మీడియా పోస్ట్ రాలేదు. దీంతో ఆ సీన్లు నిజంగానే యాడ్ అయ్యాయా లేదా వాయిదా పడ్డాయా అనే విషయంలో అభిమానుల్లో అయోమయం నెలకొంది.ప్రస్తుతానికి ఈరోజు మార్నింగ్ షోలు చూసిన ప్రేక్షకుల టాక్ లేదా మేకర్స్ ఇచ్చే అప్‌డేట్ కోసమే అందరూ ఎదురుచూస్తున్నారు.

# సమంత మునుపటి కన్నా ఇప్పుడు హ్యాపీగా ఉందా?



మా ఇంటి బంగారం మూవీకి ఆయన రైటర్ గా, కో ప్రొడ్యూసర్ గా వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు ప్రమోషన్స్ లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. స్టార్ హీరోయిన్ సమంత మరోసారి తన యాక్టివ్ నెస్ తో అభిమానుల దృష్టి ఆకర్షిస్తున్నారు. కొంతకాలంగా ఆరోగ్య సమస్యల కారణంగా సినిమాలకు, పబ్లిక్ ఈవెంట్స్ కు దూరంగా కనిపించిన ఆమె.. ఇప్పుడు మాత్రం పూర్తి జోష్ తో ప్రేక్షకుల ముందుకు వస్తుండటం హాట్ టాపిక్ గా మారింది. ఆమె నటించిన లేటెస్ట్ మూవీ మా ఇంటి బంగారం ప్రమోషన్లలో చూపిస్తున్న యాక్టివ్ నెస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి సమంత ఆ ప్రాజెక్ట్ కు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ ఈవెంట్ లో చురుగ్గా పాల్గొంటున్నారు. రీసెంట్ గా ప్రమోషన్లలో భాగంగా ఒక్క రోజులో దాదాపు 40 నుంచి 50 ఇంటర్వ్యూలు ఇవ్వడం ఆమె కమిట్మెంట్ కు బెస్ట్ ఎగ్జాంపుల్ గా చెప్పాలి. ప్రతి ఇంటర్వ్యూలోనూ చాలా సరదాగా మాట్లాడటం, సినిమా విషయాలను అభిమానులతో పంచుకోవడం గవనార్హం.కొన్ని నెలల క్రితం సమంత మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ డిసీజ్ తో ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె ఆరోగ్యంపై అభిమానుల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. చికిత్స కోసం సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సమంత, విదేశాల్లో కూడా ట్రీట్మెంట్ తీసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ పరిస్థితుల కారణంగా ఆమె పబ్లిక్ ఈవెంట్లలో చాలా అరుదుగా కనిపించేవారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపిస్తోంది. మా ఇంటి బంగారం ప్రమోషన్లలో ఆమె చూపిస్తున్న ఎనర్జీ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అభిమానులకు కొత్త హోప్స్ కలిగిస్తోంది. దీంతో కెరీర్ పరంగా సమంత సెకండ్ ఇన్నింగ్స్ ను మంచి జోష్ తో స్టార్ట్ చేశారని సినీ ప్రియులు చెబుతున్నారు. అదే సమయంలో ఆమె భర్త రాజ్ నిడిమోరు సపోర్ట్ కోసం కూడా మాట్లాడుకుంటున్నారు. మా ఇంటి బంగారం మూవీకి ఆయన రైటర్ గా, కో ప్రొడ్యూసర్ గా వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు ప్రమోషన్స్ లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. ఇంటర్వ్యూల్లో తోడుగా ఉంటూ.. సినిమా విషయాలను కూడా పంచుకుంటున్నారు. ప్రమోషన్లలో కూడా ఇద్దరూ కలిసి కనిపిస్తుండటంతో పలువురు అభిమా నులు సమంత ప్రస్తుతం మానసికంగా కూడా ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని అభిప్రాయపడుతున్నారు. ఆమె ముఖంలో కనిపిస్తున్న నవ్వు, పనిపట్ల చూపుతున్న డెడికేషన్ మాత్రం అభిమానులకు పాజిటివ్ సిగ్నల్స్ గా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు ఆరోగ్య సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత.. ఇప్పుడు తిరిగి తన వర్క్ లో నిమగ్నమై, వరుస ఈవెంట్ స్ తో బిజీగా ఉండటం ఆమె అభిమానులను సంతోషపరుస్తోంది.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555